

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి

శనివారం 26 ఏప్రిల్ 2025 పేజీలు 8


# ప్రభుత్వం ఉన్నది ప్రజల సంక్షేమం కోసమే

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఉన్నది ప్రజల సంక్షేమం కోసమే అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మాచన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణలో పలురకాలభూ సమస్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, ఈ క్రమంలో రానున్న రోజుల్లో అనేక భూ సమస్యలకు భూ భారతి వలన పరిష్కారం లభించనుందని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న భూ భారతి చట్టం, భూముల సమస్యలను సత్వర పరిష్కారానికి ఒక మంచి అవకాశమని ఆయన తెలిపారు. ఈ క్రమంలో ఏప్రిల్ 17నుంచి ఈ చట్టాన్ని పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ చట్టం ద్వారా, భూ సంబంధిత వివాదాలను త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భూ సమస్యలు తలెత్తకుండా, కుటుంబ తగాదాలు లేకుండా భూ భారతి చట్టం రైతుకు అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గతంలో ఉన్న ధరణి వల్ల అన్నదమ్ముల మధ్యన సైతం పొరపొచ్చాలు వచ్చాయని ఆయన గుర్తుచేశారు. ధరణి వల్ల చిన్న చిన్న పొరపాట్లకు సైతం ఎందరో రైతులు నష్టపోయారని ఆయన అన్నారు. మండలంలో 900 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి అని, అని పూర్తి కాగానే త్వరలో మరికొందరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఆయన చెప్పారు. ప్రతి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గానికి వస్తాయని ఆయన గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, అదనపు జిల్లా కలెక్టర్ మోహన్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, సిజే బెనహర్, తహసీల్దార్ సుందర్ రావు, ఎంపిడిఓ కరుణశ్రీ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ యాదవ్, గోవింద్ యాదవ్, మాలశేఖర్, హరికృష్ణ, భరత్‌కుమార్, వేంకటేశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వై ఆంజనేయులు, వై మొగులయ్య, వడ్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి

# అర్హత ఉన్నవారిని మాత్రమే ఎంపిక చేయాలి

## - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకంలో ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా, త్వరితగతిన నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. ఐ.డి.ఓ.సి. కాన్ఫరెన్స్ హాల్‌లో రాజీవ్ యువ వికాసం పథకంపై ప్రత్యేక డిసిసి బ్యాంకుల సమావేశం, ఇందిరమ్మ ఇండ్లు, ఎల్.ఆర్.ఎస్ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.6,000 కోట్ల నిధులు కేటాయించిందని తెలిపారు. జిల్లా స్థాయిలో ఇప్పటి వరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల నుండి 25,500 దరఖాస్తులు అందాయని, వాటిలో 8000 దరఖాస్తులను సెక్టర్ల వారీగా పారదర్శకంగా స్క్రూటినీ చేయాలన్నారు. ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా అధికారులు ఆధార్, ఆదాయం , కుల ధృవీకరణ పత్రాలతో పాటు అర్హత ప్రమాణాలను క్షుణ్ణంగా పాటించాలని సూచించారు. దరఖాస్తులను డౌన్ లోడ్ చేసి, కార్పొరేషన్ వారీగా,బ్యాంకులు శాఖల వారీగా వర్గీకరించి సోమవారంలోగా సంబంధిత బ్యాంకు మేనేజర్లకు సమర్పించాలని ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లకు కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకు మేనేజర్లకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వారంలోగా అర్హత నివేదికను అందజేయాలని ఆదేశించినారు. జిల్లా స్థాయిలో దరఖాస్తుల పరిశీలన 28మే వరకు నిర్వహించాలన్నారు. మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేశామని, ఈ కమిటీలు ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి అర్హత ఉన్నవారిని మాత్రమే ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని అధికారులు,బ్యాంకర్లు సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పనుల లక్ష్యాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతిపై మండలాల వారీగా సమీక్షించిన కలెక్టర్,ప్రతి మండలంలో గ్రౌండింగ్, బేస్‌మెంట్, మార్క్ అవుట్, రీ వెరిఫికేషన్,పూర్తి వివరాలు అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. మంజూరైన ఇండ్లలో 10 శాతం ఇండ్లకు బేస్‌మెంట్ పనులు ఒక వారం లోపే పూర్తయ్యేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలం మొదలయ్యేలోగా మంజూరు ప్రక్రియ పూర్తి చేసి,నిర్మాణ పనులు వేగంగా ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హుల జాబితా తీసుకుని,అర్హతను పరిశీలించి, నిర్మాణానికి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, ఇండ్ల నిర్మాణాన్ని పంచాయతీ కార్యదర్శితో సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణ దశలను బట్టి దశలవారీగా లబ్ధిదారులకు ప్రతి సోమవారం నాడు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమ చేయడం జరుగుతుందని అన్నారు.ఏప్రిల్ 30 లోపు ఫీల్డ్ వెరిఫికేషన్‌ను పూర్తిచేసి,అర్హులైన వారినే తుది జాబితాలో ఎంపిక చేయాలని ఆదేశించారు.నిరుపేద అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందించాలని అధికారులను ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ కొరకు వచ్చిన పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు,ఇంచార్జ్ ఎల్డీయం శ్రీనివాస రావు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, వివిధ శాఖల బ్యాంకు మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో ధాన్యం వర్కింగ్ చేసిఎఫ్‌సీఐకి అప్పగించాలి

## - మిల్లులకు వచ్చిన వరి ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా ఎప్పటికప్పుడు దించుకోవాలి - జె సి వెంకటేశ్వర్లు





**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** మిల్లులకు వచ్చిన వరి ధాన్యాన్ని ఆలస్యంచేయకుండా ఎప్పటికప్పుడు దింపుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ఆదేశించారు. శుక్రవారం ఘనపూర్ మండలంలోని సోలీపూర్ గ్రామ సింధు ట్రేడర్ ను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రం నుండి పంపించిన వరి ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా ఎప్పటికప్పుడు దించుకొని ట్రక్ షీట్ పై సంతకం చేసి పంపించాలని సూచించారు. అదేవిధంగా వచ్చిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి సకాలంలో ఎఫ్. సి.ఐ. కి పాటించాలని సూచించారు. అనంతరం చిట్యాల మార్కెట్ యార్డు గోదాములు సందర్శించారు. గోదాములకు వస్తున్న ధాన్యం త్వరగా దించుకొని లారీలను పోయించాలని ఆదేశించారు.







## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు : ఎంపీడీవో ఇసాక్ హుసేన్



**చారకొండ: మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను అర్హులకే అందజేస్తామని ఎంపీడీవో ఇసాక్ హుసేన్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితాను పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి గణేష్ ఉన్నారు.

## వినోదాత్మాక విజ్ఞాన వేసవి శిబిరం



**పాలమూరు మేజర్ న్యూస్ :** విద్యా విషయక అంశాల్ని, సంస్కృతిక అంశాల్ని వినోద త్మాకంగా అందించేందుకు మే 3 నుంచి సుద్దాల హనుమంతు సంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో వేసవి శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఆ వేదిక గౌరవ అధ్యక్షులు డా. మధుసూదన్ రెడ్డి, బెక్కెం జనార్ధన్, వి. కురుమూర్తి వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని సుశ్రుత ప్రజా వైద్యశాలలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పదేళ్లు పైబడిన బాలబాలికలకు స్పోకెన్ ఇంగ్లీష్, ఫండమెంటల్ మాథ్స్, చిత్రలేఖనం, క్లాసికల్ డాన్స్, వెస్టన్ డాన్స్, ఫోక్ డాన్స్ విభాగాల్లో శిక్షణను ఇవ్వనున్నట్లు వారు వివరించారు. మే 3న జరగనున్న ప్రారంభ కార్యక్రమాన్ని మహబూబ్నగర్ డిఇఓ ఏ ప్రవీణ్ కుమార్ ప్రారంభించనున్నారని, ముగింపు ప్రదర్శన కార్యక్రమం మే18న జరగనున్నట్లు వారు వెల్లడించారు. ఆసక్తి గల విద్యార్థులు 82470 82738, 73960 21638, 9603387135 నెంబర్లకు ఫోన్‌చేసి రిజిస్ట్రేషన్ చేయించుకుని, వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకుని, సృజనత్మాకతను పెంపోందించుకోవాలని వారు సూచించారు. సమావేశంలో ఆ వేదిక కార్యకర్తలు కురుమయ్య, ప్రమోద్, రాము పాల్గొన్నారు.

## చేయూత ఆశ్రమంను సందర్శించిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, సెక్రెటరీ రజిని



**వనపర్తి రూరల్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చిట్యాల గ్రామం సమీపానగల చేయూత ఆశ్రమమును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యం లో సందర్శించిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ,సెక్రటరీ వి.రజనీ ఆశ్రమం లోని చిన్నారుల తో ముచ్చటించారు. ఆశ్రమంలోని సదుపాయాల ను పరిశీలించి , మెరుగైన సౌకర్యాల పట్ల ఏవైనా సమస్యలు ఉన్నచో తమ దృష్టి కి తీసుకురావాలని తెలియజేశారు.

## ఉగ్రవాద దాడిలో చనిపోయిన మృతులకు నివాళులు అర్పించిన మాజీ ఎంపీపీ శాంతి రంగ్య



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శుక్రవారం నాడు భారతీయా ఎక్తా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీ లో హిందూ. ముస్లిం యూవకులు పెద్ద మొత్తము లో పాల్గొని "భారత్ మాతాకీ జై".వందేమాతరం. హిందూస్తాన్ జిందాబాద్. పాకిస్థాన్ మూర్ధ బాద్ నినాదాలతో ర్యాలీ తీశారు. శాంతి రంగ్య మాట్లాడుతూ పహాల్ గాం లోని బైసారీస్ జరిగిన ఉగ్రా దాడీని ముక్తాకంఠం తో కండిస్తూ భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కేంద్ర. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. %ాఱ% శేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు దేశం మన కుటుంబం కోసం మాత్రమే ఆలోచించాలి సోషల్ మీడియాలో ఇతర దేశాస్థులకు మద్దతుగా ఎలాంటి పోస్టులు పెట్టకూడదు మీకు తెలిసిన వారు ఎవరైనా భారతా దేశం గూర్చి తక్కువ చేసి మాట్లాడిన ఊరోకోవొద్దు అని అన్నారు. మహమ్మదాబాద్ బీజేపీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఎల్లప్పుడూ ఇలాగే భారతీయులుగా ఉండాలని. మనమంతా ఒకే కుటుంబం అనే భావనతో నడుచుకోవాలి అని ఉగ్రా దాడిలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యులకు రెండూ నిముషాలు మౌనం పాటించారు. బీజేపీ మండల అధ్యక్షులు ముస నరసింహ. జిల్లా నాయకులు కృష్ణ. కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ శాంతి రంగ్య. జూనెద్. ఆఫ్సార్. కాశినాథ్. జయవర్ధన్ రెడ్డి. రాజు. తిరుపతి. భీమ్ శంకర్. హరి. పాల్గొన్నారు.

## ఉద్యమాల ద్వారానే ఉద్యోగ భద్రత : పాలమూరు అధ్యయన వేదిక రాఘవాచారి



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** ఉద్యమించడం తెలంగాణ పౌర సమాజానికి కొత్త కాదని, తరతరాలుగా ఆధిపత్యం పై ఉద్యమించి విజయాలను సాధించిన ఘనత, ఘన చరిత్ర ఈ ప్రాంతానికి ఉందని, అదేవిధంగా విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ అధ్యాపకులు కూడా తమ ఉద్యమాన్ని మరింత ఉత్సాహంతో కొనసాగించి తమ హక్కులు సాధించుకోవాలని, అందుకు పౌర సమాజమంతా తమకు బాసటగా నిలుస్తుందని పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షులు ఎం. రాఘవాచారి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 12 విశ్వవిద్యాయాలలో పనిచేస్తున్న 1200 మంది కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు గత వారం రోజులుగా, నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా పాలమూరు విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు చేపట్టిన నిరవధిక సమ్మెను ఉద్దేశించి శుక్రవారం రాఘవాచారి సంఘీభావాన్ని ప్రకటించారు.రాఘవ చారి నట్లాడుతూ ప్రభుత్వాలు విద్య పట్ల ప్రదర్శిస్తున్న సవతి తల్లి ప్రేమకు నిదర్శనమే నేడు కాంట్రాక్టు అధ్యాపకులు చేస్తున్న నిరవధిక సమ్మె అని, ఉన్నత విద్యావంతులైన యూనివర్సిటీ అధ్యాపకులు సమాజానికి, విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తున్న అధ్యాపకులు టెంట్ కింద కూర్చోవడం సభ్య సమాజానికి తలవంపు అని, ఎన్నికల ముందు తాము ప్రకటించిన వాగ్దానాలను నిలబెట్టుకొని వెంటనే కాంట్రాక్టు అధ్యాపకుల న్యాయమైన డిమాండ్ అయిన సర్వీసు రెగ్యులరైజేషన్ చేయాలన్నారు. తమ హక్కులు సాధించుకునే వరకు అధ్యాపకులు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తూనే విద్యార్థులు, పౌర సమాజ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు లను తమతో కలుపుకొని పోవాలన్నారు. స్థానికంగా ఉన్న మేధావుల సేవలను గుర్తించి వారిని రెగ్యులరైజేషన్ చేయడం ద్వారా సముచితంగా గౌరవించి తెలంగాణ సమాజాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాల్సిన కనీస బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. కాంట్రాక్టు అధ్యాపకులు చేస్తున్న నిరవధిక సమ్మెకు పాలమూరు అధ్యయన వేదిక పూర్తి మద్దతు ప్రకటిస్తుందని పేర్కొన్నారు. నిరవధిక సమ్మెలో కాంట్రాక్టు అధ్యాపకులు పాల్గొన్నారు.

## గందరగోళం సృష్టిస్తున్న గద్వాల ఎమ్మెల్యే

### - కారు గుర్తుతో గెలిచి కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీలో పెత్తనం ఏంటయ్యా

### - కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల ఎమ్మెల్యే గుర్తుతో గెలిచి కాంగ్రెస్లో పెత్తనం ఇస్తామంటే చూస్తూ ఊరుకోవాలా.? ఇప్పటికీ ఏ పార్టీలో ఉన్నావో నీకే ఒక అవగాహన లేదని శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో నువ్వు పచ్చని పల్లెటూళ్ళలో ఇందిరమ్మ కమిటీల పేరిట వైశ్యామ్యాలు సృష్టిస్తున్నావని, ఇందిరమ్మ పార్టీకే ఓటు వేయని మీరు ఇందిరమ్మ కమిటీలకు అర్హులు ఎట్లా అవుతారో తెలియజేయాలని.దీనిని అభివృద్ధి అంటారా..? అరాచకం అంటారో...? నీకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు సమాధానం చెప్పాలని,రాత్రనకా పగలనకా కాంగ్రెస్ జెండా మోసిన వారికి ప్రభుత్వ పథకాలు దక్కకుండా చేస్తున్న నీకు తగిన గుణపాఠం చెప్పడానికి కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని, నువ్వు కేవలం ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తున్నావని. ఈ విషయం ప్రభుత్వ పెద్దలకు ఇప్పుడిప్పుడే అర్థమైతుందని తెలుసుకుంటే మంచిదని గుర్తు చేశారు. అధికారులు ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఎమ్మెల్యే వర్గానికి కొమ్ము కాస్తే, సామాన్య జనాల నుండి మీకు నిరసన తప్పదని అధికారులు ఇప్పటికైన నిరుపేద అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపు చేయాలన్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ నిరుపేద ప్రజలకు అండగా నిలుస్తుందని గ్రామ స్థాయి అధికారుల నుంచి జిల్లా అధికారులు ఎవరైనా సహించే ప్రసక్తి లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, డిటిడిసి నర్సింహులు, జమ్మిచేడు ఆనంద్, పటేల్ శ్రీనివాసులు,టిఎన్ఆర్ జగదీష్,రాజారెడ్డి,కొండపురం మహానంది రెడ్డి ,అనంతపురం రాములు,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, దడవాయి నర్సింహులు, ఓబులోనిపల్లి పరుశరాముడు, చేపల చిన్న,గోవింద్,కపట్రాల వెంకట్రాములు తదితరులు పాల్గొన్నరు.

## ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి మార్కులతో విజయభేరి మోగించిన సివి రామన్ కళాశాల విద్యార్థులు

### - విద్యార్థులను అభినందించిన కళాశాల యజమాన్యం



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో జిల్లా కేంద్రంలోని సివి రామన్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులతో విజయభేరి మోగించి వనపర్తి జిల్లాలోనే చరిత్రను సృష్టించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 993 మార్కులు చరణ్ తేజ , అర్షియా, 992 మార్కులు రాధిక, అక్షయ, విశ్వతేజ, 991 మార్కులు సంధ్య, 990 మార్కులు అక్షిత, తులసి, బైపీసీ విభాగంలో 988 మార్కులు అక్షయ, 984 మార్కులు మౌనిక, 982 మార్కులు శ్వేత, నవ్య ప్రథమ సంవత్సరంలో 900 కు పైగా 8 మంది విద్యార్థులు సాధించి జిల్లా స్థాయిలో రికార్డ్ లు సృష్టించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రథమ ద్వితీయ సంవత్సర విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ వీరయ్య, జాన్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, కోశాధికారి కుమారస్వామి, ప్రిన్సిపల్ ప్రకాష్ మల్లికార్జున్ లు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## గులాబీ జెండానే తెలంగాణకు శ్రీరామ రక్ష, బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

### - గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చిన్నపాడు, ఎములోనిపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు సమక్షంలో వారి స్వగృహానికి నందు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా చిన్నపాడు గ్రామం నుంచి పార్టీలో చేరిన వారు కోట్ల సవారన్న, రంగస్వామి, బస్వరాజు, వాగుమంట గోపాల్, భూపాని నరసింహులు, వాగుమంట ఆంజనేయులు, కొత్త బావి రాజు, సుధాకర్, పోతుల నరసింహులు,జూలకల్ వెంకటేష్,కావాలి భీమన్న, ఏనుగుల నాగరాజు మరియు ఎములోనిపల్లి గ్రామం నుంచి మల్లేష్, కే.లక్ష్మణ్, విష్ణు, ప్రవీణ్, శివ, దండు గోపాల్, మహానంది, పూజారి ఆంజనేయులు,దండు కురుమన్న, పూజారి గోవింద్, సవరన్న,దండు కోటి, సాయిరాములు, దండు ఆంజనేయులు, దండు లక్ష్మన్న,దండు మహేష్ మరియు తదితరులు కి బాసు హనుమంతు నాయుడు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో మోనేష్, వెంకటేష్ నాయుడు,శ్రీరాములు,ముని మౌర్య,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పరిశీలన కొనసాగుతున్నది. శుక్రవారం మండల పరిధిలోని జంగమయ్యపల్లి, వెంకటేశ్వరతాండ, మెట్టుగడ్డ తాండ, చౌడూర్ గ్రామాలలో ఎంపీడీవో జయరాం నాయక్ ఏపీవో జ్యోతి ఆయా గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకులు గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. తదనంతరం మండల పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకంకు సంబంధించి మండల కేంద్రంలోని వివిధ బ్యాంక్ మేనేజర్స్ తో మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్, ఎంపీడీవో జయరాం నాయక్, ఎంపీఓ భద్రూ నాయక్ లు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం : ఎంపీడీవో వెంకట్రాములు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఎంపీడీవో వెంకట్రాములు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని తర్నికల్, తర్నికల్ తండా లో ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభించారు. అందులో భాగంగా తర్నికల్ తండాలో 20 మంది లబ్ధిదారులను, తర్నికల్ లో 65 మంది లబ్ధిదారులను వెరిఫై చేయడంచేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అర్హులకు తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని ఎంపీడీవో పేర్కొన్నారు, ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు సుష్మ, బాలరాజు, సీనియర్ సహాయకులు ఫిరోజ్ ఖాన్, జూనియర్ సహాయకులు రమేష్ లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## మలేరియాను తరిమికొడుద్దాం



**కోస్గి మేజర్‌న్యూస్:** ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు కిష్టమ్మ అన్నారు. శుక్రవారం ప్రపంచ మాలేరియా దినోత్సవం సందర్భంగా ఏ ఎన్ ఎం, ఆశ కార్యకర్తలతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మాలేరియా మహమ్మరిని తరిమికొట్టి మాలేరియా రహిత సమాజాన్ని నిర్మించాలని ప్రజలకు సూచించారు. మాలేరియా వ్యాధికి ప్రధాన కారణమైన దోమలను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. దోమకాటు వల్లమనిషి ఆరోగ్యంపై పెను ప్రభావం చూపుతుందని అన్నారు. దోమలు ముఖ్యంగా నిల్వ నీటి ప్రాంతంలో వుంటాయని, మాలేరియా వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది మణిమాల, నర్సింహా రెడ్డి, సౌందర్య, వైష్ణవి, గాయత్రి, లక్ష్మి, నర్సమ్మ, బస్తీ దావఖానా, డాక్టర్ స్, శ్రీనివాసులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా వ్యాధిని పూర్తిగా అరికడదాం - పల్లె దవఖాన డాక్టర్ తిరుపతి



**మక్తల్ మేజర్‌న్యూస్:** దోమకాటుతో వ్యాపించే మలేరియా వ్యాధిని పూర్తిస్థాయిలో అరికడదామని పల్లె దవఖాన డాక్టర్ తిరుపతి అన్నారు. శుక్రవారం ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని కర్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మలేరియా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హబీబ్, డాక్టర్ వినోద్, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ సమీనా, సూపర్వైజర్ సాయిబాబు, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# 2030 నాటికి మలేరియా పూర్తిగా నిర్మూలించాలి

## - ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం వెంకట దాస్



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** 2030 నాటికి మలేరియాను పూర్తిగా నిర్మూలించాలని ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం వెంకట దాస్ అన్నారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ ర్యాలీ పాత కలెక్టరేట్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకట దాస్ మాట్లాడుతూ 2030 నాటికి మలేరియా పూర్తిగా నిర్మూలనకై వైద్య సిబ్బంది నిబద్ధతితో పనిచేయాలని సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల మేరకు 2008 నుండి ప్రతి సంవత్సరం ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్మోడియం పరాన్న జీవులు గల ఆడ అనాఫిలిస్ దోమ కాటు ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని తెలియజేశారు. దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు. దోమల ద్వారా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, మెదడు వాపు వ్యాధులు వ్యాపిస్తాయని మన ఇల్లు మరియు పరిసరాలలో ఈ వ్యాధికారగా దోమలు పెరుగుతాయని అన్నారు. 2024 సంవత్సరంలో నాగర్ కర్నూల్ జిల్లాలో నాలుగు మలేరియా కేసులు నమోదయ్యాయని వీరికి మలేరియా చికిత్స అందించి , ఆ ఇంటి పరిసరాలలో కల ఇండ్లలో పైరెత్రం స్ప్రే, ఆంటీ లార్వా మందులను పిచికారి చేయించామని తెలిపారు. ప్రతి ఒక్కరూ దోమలు పుట్టకుండా కుట్టకుండా చేయడంలో ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలు తమ ఇంటి ఆవరణలో, మరియు కప్పు పైన పనికిరాని సీసాలు, డబ్బాలు, రబ్బర్ టైర్లు, కొబ్బరి చిప్పలు లేకుండా చేసుకోవాలని ప్రతి ఒక్కరూ వారానికి ఒకసారి స్వచ్ఛందంగా డ్రై డే( పొడి దినం) పాటించాలని . నీరు నిల్వ ఉంచే డ్రమ్ములలో, నీటి తొట్లలో వారానికి ఒకసారి నీటిని తొలగించి, కొబ్బరి పీచుతో శుభ్రంగా కడిగి, ఒక 30 నిమిషాలు ఆర పెట్టుకోవడం ద్వారా ఈ వ్యాధికారక దోమలు పెరగకుండా చేయగలమని అన్నారు. ఇంటిపై న ఉండే ఓవర్ హెడ్ ట్యాంకుపై తప్పనిసరిగా మూత ఉంచుకోవాలని ఇంటి లోకి దోమలు ప్రవేశించకుండా కిటికీలకు తలుపులకు జాలీలు పెట్టుకోవాలని మరియు దోమతెరలు వాడడం ద్వారా దోమలను నియంత్రించగలమని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో టీకా కరణధికారి డాక్టర్ రవికుమార్, అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్. శ్రీనివాసులు, వైద్యాధికారులు డాక్టర్ వాణి, డాక్టర్ సంతోష్ అభిరామ్, ఎం ఎల్ హెచ్ పి లు, పర్యవేక్షణ సిబ్బంది, ఏఎన్ఎంలు,మగ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో పెండింగ్ భూ సమస్యలకు పరిష్కారం



**కోస్గి మేజర్ న్యూస్:** ఎన్నో సంవత్సరాలుగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్పష్టం చేశారు. రైతులు ఈ కొత్త చట్టం లోని సెక్షన్ల పై అవగాహన పెంచుకోవాలని ఆమె సూచించారు. భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా శుక్రవారం కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌లో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ధరణిని రద్దుచేసి రైతు సంఘాలు, రెవెన్యూ అధికారులు, మేధావులతో చర్చలు జరిపి ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబంధించిన అన్ని భూ సమస్యలను పరిష్కరించడమే కాకుండా, వారికి భూధార్ కార్డును ఇవ్వడం జరుగుతుందన్నారు. ధరణిలో అధికారులకు అధికారాలను తొలగించడం వల్ల భూ సమస్యల పరిష్కారం నిమిత్తం రైతులు సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, భూ భారతిలో అలాంటి అవసరం లేదని తెలిపారు. కింది స్థాయి అధికారుల వద్ద పొరపాట్లు జరిగితే లేదా పని కాకపోయినా పై స్థాయి అధికారులు న్యాయం చేసే అవకాశం భూ భారతిలో ఉందన్నారు. ధరణిలో రూల్స్ లేవని, కానీ భూ భారతిలో నిర్దిష్టమైన రూల్స్ ఉన్నాయని ఆమె తెలిపారు. అధికారులు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అలాగే రైతులు సైతం భూ భారతి చట్టం అమలులో అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. భూముల సర్వేకు రాష్ట్ర ప్రభుత్వం లైసెన్స్ సర్వేయర్లను నియమించనుందని చెప్పారు. ధరణిలో లేని అనేక వెసులుబాట్లు భూ భారతి చట్టంలో ఉన్నాయన్నారు .చట్టంలో మోకపై ఉన్న రైతులకు హక్కు ఉండాలన్నదే భూ భారతి చట్టం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. 99 శాతం కేసులు భూ భారతిలో తహసిల్దార్ వద్దనే ఉచితంగానే పరిష్కారం అవుతాయన్నారు. మ్యుటేషన్లు 30 రోజుల్లో అవుతాయని, ఒకవేళ కాకపోతే పోర్టల్ లో ఆటోమేటిక్ గా 31 రోజు అవుతుందని తెలిపారు. కింది స్థాయి నిర్ణయాన్ని పై స్థాయిలో అప్పీల్ చేసే అవకాశం భూ భారతిలో ఉందన్నారు. పాత చట్టంలోని లోటు పాట్లు, కొత్త చట్టం లోని వెసులుబాట్ల గురించి కలెక్టర్ క్లుప్తంగా వివరించారు. ఈ సదస్సులో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, సింగిల్ విండో అధ్యక్షుడు భీమ్ రెడ్డి, తహాసిల్దార్లు బక్క శ్రీనివాస్, భాస్కర స్వామి, ఎంపీడీవో శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, కోస్గి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘు వర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరచుకోండి

## - సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి



**లింగాల మేజర్ న్యూస్:** రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగ పరచుకొని మంచి లాభాలు గడించాలని సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అంబటిపల్లి, జిలుగుపల్లి గ్రామాలలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల మాటలు నమ్మి మోసపోకుడదని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని వెల్లడించారు. రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకూడదని రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఉండే విధంగా మండలంలో లింగాల, అంబటిపల్లి, అవుసలికుంట, జిలుగుపల్లి, శాయిన్ పేట, సురాపూర్, కొత్తకుంటపల్లి, కోమటికుంట 8 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దళారుల మాటలు నమ్మి మోసపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర ఇస్తున్న కొనుగోలు కేంద్రాలలో విక్రయించి అధిక లాభాలు గడించాలని రైతులకు సూచించారు. రైతులకు మద్దతు ధరగా ఈ గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ.2320, సాధారణ రకానికి క్వింటాలుకు రూ.2300 ప్రకటించిందని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతన్నల ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. రైతుల నుండి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు సకాలంలో డబ్బులు అందే పనులను వేగవంతం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఉపాధ్యక్షులు వెంకటగిరి, సీఈవో పాండు, అచ్యుత రెడ్డి, యాసాని వెంకటస్వామి పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE III-ADDL. JUNIOR CIVIL JUDGE AT: MAHABUBNAGAR**
**O.S. No. 489 of 2024**
Between:
Tangedi Ramulu ...Plaintiff
And
1. The Tahasildar, Hanwada Mandal
2. To whom so ever concerned
...Defendants

**NOTICE**

To
To whom so ever it may concerned
Take notice that the above O.S. No.489/2024 filed by the plaintiff against the defendants for declaration that the plaintiff is the Class-II legal heir of late Thangedi Kondaiah @ Thangedu Kondaiah S/o late Ramulu R/o Yaronipally Village, Hanwada Mandal, Mahabubnagar Dist., and the said case is posted on 07-05- 2025 for appearance of anybody in interest with regard to declare the plaintiff as legal heirs of deceased Thangedi Kondaiah @ Thangedu Kondaiah in person or through their advocate, in case failed to appear before this Hon'ble Court on 07-05-2025 at 10:30 AM, the petition will be decided on merits.
"By the order of the Court"
**K.GOPAL** Advocate, Mahabubnagar.
Cell No. 9440587545

## ఆల్ ఇండియా ఒలంపియాడ్ గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థి






**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ఉప్పుంతల మండలం లో పెనిమిల్లి గ్రామానికి చెందిన కిరణ్, పద్మ దంపతుల కుమారుడు హరీష్ ఆరో తరగతి విభాగంలో ఆల్ ఇండియా ఒలంపియాడ్ పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించాడు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని గ్రామస్తులు అభినందించారు మరియు మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. హరీష్ ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు చదువులో ముందుండాలని పలువురు గ్రామస్తులు కోరారు.

## ఇంటర్మీడియట్లో సత్తా చాటిన నల్లమల్ల విద్యార్థిని దక్షాయిని



**లింగాల, మేజర్ న్యూస్:** చదువుకు పేదరికం అడ్డు ఆటంకం కాదని ఉన్నత లక్ష్యాన్ని సాధించాలని దృఢ సంకల్పం ఉన్నప్పుడు ఎంతటి పెద్ద లక్ష్యానైనా సులువుగా సాధించవచ్చునని నిరూపించింది మండల పరిధిలోని క్యాంప్ రాయవరం గ్రామానికి చెందిన పేరుమల్ల దాక్షాయిని అనే ఇంటర్మీడియట్ విద్యార్థిని. వివరాలలోకి వెళితే ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో తన సత్తా చాటుతూ క్యాంపు రాయవరం గ్రామానికి చెందిన పేరుమల్ల నాగరాజు కూతురు పేరుమల్ల దాక్షాయిని మంచి ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. హైదరాబాద్ టీఎస్ డబ్ల్యూ ఆర్ జె సి గౌడ్ దొడ్డి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బైపిసి సెకండియర్ చదువుతున్న దాక్షాయిని ఇంటర్ మొదటి సంవత్సరంతో కలుపుకొని 980 మార్కులు సాధించి తన ప్రావీణ్యం కనబరిచింది. దాక్షాయిని చదువులో రాణించడం పట్ల కుటుంబ సంతోషం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులు శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. విద్యాభిమానులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ దాక్షాయిని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి సాధించాలని అభినందించారు.

## ఏడీఈకి వినతి



**కల్వకుర్తి మేజర్న్యూస్:** పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మీటర్లు, ప్యానెల్ బోర్డులు అమర్చాలని కోరుతూ శుక్రవారం డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏడిఈ శంకరయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లు గత ఫిబ్రవరి నెలలో 12 వ తారీఖున ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారని తెలిపారు, విద్యుత్ మీటర్లు నాలుగు రోజుల్లో అమర్చలని ఎలక్ట్రిసిటీ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించినప్పటికీ ఇప్పటివరకు ఎలక్ట్రిసిటీ అధికారులుఇలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు, మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు విద్యుత్ మీటర్లు మంజూరు చేయలేదని ఎప్పుడు అడిగినా వారంలో పూర్తవుతుందని అధికారులు నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారన్నారు. విద్యుత్ మీటర్లు అమర్చకపోవడం వల్ల చాలామంది ఇండ్లలోకి రావడం లేదని కొంత మంది వైర్లకు కొండ్లు తగిలించుకొని నివాసం ఉంటున్నారని తెలిపారు,విద్యుత్ లేక ఇండ్లలోకి పాములు తేళ్లు వస్తున్నాయని వెంటనే మీటర్లు ఏర్పాటు చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ డెవలప్మెంట్ అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పి. నరసింహ, ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి వెంకటాచారి, సహా కార్యదర్శి సాయిబాబు, పద్మ ,కోశాధికారి శ్రీనివాసులు, నాయకులు చంద్రయ్య, సుభాన్ ,సిరాజ్ ,కిరణ్ చారి, వెంకటేష్ ,వినయ్ ,చంద్రమౌళి, చారి, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## ఉగ్రవాదుల దాడి హేయనీయం : డా. స్వామి శాంతానంద



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పహల్గావ్ లో సామాన్య యాత్రికులపై మూకుమ్మడి ఉగ్ర దాడి చేసి అమానవీయంగా ప్రజలను చంపడం హేయమైన చర్య అని ,ప్రత్యేకించి హిందువులను లక్ష్యంగా చేసుకుని హిందువులపై దాడి చేసి చంపడం దారుణమైన విషయమని ఇట్టి ఉగ్రవాద దాడులను శక్తి పీఠం తీవ్రంగా ఖండిస్తుందని శక్తి పీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ డా? స్వామి శాంతానంద పురోహిత్ అన్నారు .అంతకుముందు శక్తి పీఠం నుండి సెంటర్ చౌక్ వరకు ఉగ్రదాడులను నిరసిస్తూ శాంతియుత నిరసన ర్యాలీని చేపట్టారు.ఉగ్రదాడుల్లో ప్రాణాలు కోల్పోయిన హిందూ సోదరులకు శ్రద్ధాంజలి ఘటించి మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి రెండు నిమిషాల పాటు మౌనాన్ని పాటించారు. ఇట్టి కార్యక్రమములో శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు , భజనా మండలి సభ్యులు , మహిళా కమిటీ సభ్యులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సన్మార్గంలో నడిచేందుకు... ఆధ్యాత్మికంతో పాటు క్రీడలు అవసరం - ఆదిత్య పరాశ్రీ స్వామి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఉట్కూర్ మండలంలోని బిజ్వర్ లో అంబత్రయ ఆలయ వ్యవస్థాపకులు పరాశ్రీ స్వామి క్రీడలను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నతనం నుంచే సన్మార్గంలో నడిచేందుకు ఆధ్యాత్మికంతో పాటు ఆటలు ఎంతో అవసరమని స్వామి అన్నారు.అంబాత్రయ క్షేత్రం ఆవరణలో 44వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలు 25 నుంచి 27వ తేదీ వరకు మూడు రోజులపాటు జరిగే పోటీలను ఆదిత్య పరాశ్రీస్వామి ప్రారంబించారు.ఈ పోటీలు అట్ట హసంగా ప్రారంభం అయ్యాయి.ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతు ఆధ్యాత్మికం తోనే భక్తి సన్మార్గం ఏర్పడుతుందని అన్నారు.అలాగే క్రీడలు క్రమశిక్షణ అలవరుస్తాయని దాంతో వ్యసనాలకు దూరమై ఆరోగ్యంగా ఉంచుతాయి అన్నారు .ఆరోగ్యం ఆధ్యాత్మికం తోడైతే సన్మార్గం ఏర్పడుతుందనిఅన్నారు.అందరూ సన్మార్గంలో నడిచి దేశభక్తి ఆధ్యాత్మికతను పెంపొందించాలని ఉపదేశించారు.ఈ క్రీడల్లో రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి 600 మంది బాలబాలికలు షూటింగ్ బాల్ పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ సిహెచ్ ఐలయ్య టోర్నమెంట్ ఆర్గనైజర్ రమేష్ రిటైర్డ్ పి ఈ టి గోపాలం. పిడిలు, పి టి లు విష్ణువర్ధన్ రెడ్డి. ఆంజనేయులు మంజునాథ్ శ్రీనివాస్ పవన్ సాయి రాఘవేందర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్



**దేవరకద్ర ,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో ఐ.కె.పి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను మండలం వ్యవసాయ మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేసిన పి. ఏ.సి.ఎస్.ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. చౌదర్ పల్లి లో ఐ.కె.పి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్లు పరిశీలించారు.ధాన్యం కొనుగోళ్లు మంద గతిన ఉండడం గమనించికొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం ఎప్పటికప్పుడు రైస్ మిల్లకు తరలించాలని ఆదేశించారు. ప్యాడి క్లీనర్ గురించి నిర్వాహకులను కలెక్టర్ ప్రశ్నించారు. ప్యాడి క్లీనర్ రిపేరింగ్ వచ్చింది తీసుకుని రావాలి చెప్పడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే ప్యాడి క్లీనర్ ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు .ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూ.లు బోనస్ అంద చేస్తున్నట్లు తెలిపారు. రైతునుండి ధాన్యం కొనుగోలు తర్వాత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పూర్తి బాధ్యత వహించాలని, ట్యాగ్ చేసిన మిల్లుకు రవాణా చేయాలని సూచించారు. వర్షాల వలన ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దేవరకద్ర మండల వ్యవసాయ మార్కెట్ యార్డు లో పి. ఏ.సి.ఎస్. సెంటర్ లో ధాన్యం నిల్వలు పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని సంచులు రైస్ మిల్లు కి తరలించారు ఇప్పటివరకు 10 వేల బ్యాగ్ లు రైస్ మిల్ కు వెళ్లిపోయాయని ఇంకా 10 వేల సంచుల ధాన్యం మార్కెట్ యార్డ్ లో ఉందని తెలిపారు. గన్నిలను వెంటనే సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ పౌర సరఫరాల సంస్థ అధికారితో మాట్లాడి ఆదేశించారు రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. కచ్చితంగా ప్యాడి క్లీనర్లను ఉపయోగించి చెత్త,తాలు లేని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి ప్రభుత్వం మద్దతు ధర పొందాలని సూచించారు.

## సమ్మర్ క్యాంపు ప్రారంభం



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ క్యాంపును ప్రారంభించడం జరిగింది మాగనూరు మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు పాల్గొంటున్నారు ఇందులో 10 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వయసుగల యువతీ యువకులు దాదాపుగా 50 నుండి 60 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు ఈ క్యాంపు జూన్ 10వ తేదీ వరకు కొనసాగుతుంది సమయం ఉదయం 6:30 నుంచి 8:30 వరకు మరియు సాయంత్రం నాలుగు గంటల నుంచి 5:30 వరకు ఉంటుంది ఎమ్మార్వో ఆఫీస్ పక్కన గ్రౌండ్లో క్యాంపు నిర్వహించబడుతుంది మరియు వివిధ గ్రామాల యువతీ యువకులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాకేష్ పీడీ గారు కోరారు విద్యార్థులకు ఈ క్యాంపు ద్వారా కబడ్డీ వాలీబాల్ అథ్లెటిక్ కి సంబంధించిన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది క్యాంప్ ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో వివిధ క్రీడారంగాల్లో ముందుకు వెళ్లే విధంగా తీర్చిదిద్దుతామని అన్నారు అదేవిధంగా విద్యార్థులు ఆర్మీ మరియు పోలీస్ ఉద్యోగాలకు వెళ్లాలనుకున్న వారికి ఈ క్యాంపు ద్వారా శిక్షణ లభిస్తుందని చెప్పారు ఈ కార్యక్రమామం లో గ్రామ పెద్దలు ఆనంద్ గౌడ్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంప్ లో పాల్గొని శారీరకంగా మానసికంగా దృఢంగా కావాలని ఈ సమ్మర్ క్యాంప్ లో పాల్గొన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా భవిష్యత్తులో తప్పకుండా వివిధ రంగాలలో రాణించాలని మాగనూరు మండలానికి మంచి పేరు తీసుకుని రావాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నటువంటి వారియర్స్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఆంజనేయులు ఆర్మీ గారిని మరియు పిడి రాకేష్ శర్మను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఈ టీ వెంకటేష్ మాజీ సర్పంచ్ రాజు గ్రామ పెద్దలు అనంద్ గౌడ్. మధుసూదన్ రెడ్డి .కే కృష్ణయ్య. చెన్నప్ప .అశోక్ గౌడ్ .రాంగోపాల్ శెట్టి. పూల రాము .నర్సింలు .వెంకటేష్ గౌడ్ (జానీ) గ్రామ పెద్దలు యువకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని రూపుమాపాలి....!

### - పచ్చని పహల్గాంలోయలో మరణించిన అమరవీరులకు నివాళులు

### - వనపర్తి పౌర సంబంధాల అధికారి.సీతారాం




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పచ్చని ప్రకృతి రమనీయతతో పర్యాటకులను ఆకర్షిస్తున్న పహల్గాంలో జరిగిన దాడితో భయానక పరిస్థితులు నెలకొనే లా చేసిన ఉగ్రవాదాన్ని రూపుమాపాలని వనపర్తి ప్రజా సంబంధాల అధికారి సీతారాం తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఉగ్రదాడి కి నిరసనగా, అందులో మరణించిన అమరవీరులకు కొవ్వొత్తుల ప్రదర్శనతో వనపర్తి వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో శుక్రవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీపీఆర్ఓ సీతారాం మాట్లాడుతూ భారతదేశంలో అన్ని మతాలు, కులాల ప్రజలు ఐక్యమత్యంతో జీవిస్తున్నారని, ఒకరి కష్ట సుఖాల్లో ఒకరు పాలుపంచుకుంటున్నారని తెలిపారు. భారత ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దు చేసి కాశ్మీర్ ను అభివృద్ధి చేస్తోందని, కొన్నేళ్లుగా పర్యాటకరంగం ఊపందుకుందని అన్నారు. వివిధ రాష్ట్రాలు, దేశాలకు చెందిన పర్యాటకులు పహల్గాం కు వెళ్తూ స్వేచ్ఛగా ప్రకృతిని ఆస్వాదిస్తున్నారని అన్నారు. కానీ ఇది ఓర్వలేని వారు ఉగ్రవాదులను ప్రేరేపించి.. పచ్చని కాశ్మీర్ లో అలజడి సృష్టించేందుకు దాడి చేయించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు ప్రతీ విషయాన్ని పరిగణలోకి తీసుకొని.. ఎలా కట్టడి చేయాలో ప్రత్యేక ప్రణాళిక రచించాలని కోరారు. ఇండస్ వాటర్ ట్రీటీని వెనువెంటనే నిలుపుదల చేయడంతోపాటు క్రాస్ బార్డర్ టెర్రరిజాన్ని నిర్మూలించేందుకు సాయుధ బలగాలకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలని అన్నారు. భారతదేశం శాంతిని కోరుకుంటుందని అలా అని మన పౌరులపై దాడి చేసి చంపేస్తే ప్రతిఘటన కూడా తీవ్రంగా ఉండాలన్నారు. సీనియర్ జర్నలిస్టు కొండన్న మాట్లాడుతూ భారతదేశంలో ఎప్పుడు ఉగ్రదాడి జరిగినా దాయది పాకిస్థాన్ హస్తం ఉందని తేటతెల్లమైందని అన్నారు. ఉగ్రవాదాన్ని తరాలుగా పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఇప్పటికే ఆ దేశం ఆర్థికంగా చితికిపోయినా.. దేశాభివృద్ధిని వదిలేసి.. కేవలం ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పౌర సంబంధాల శాఖ అధికారి.(డిపీఆర్ఓ)సీతా రాం నాయక్, వర్కింగ్ సీనియర్ జర్నలిస్టులు. నోముల రవీందర్ రెడ్డి, బోలెమోని రమేష్, కొండన్న యాదవ్, జానీ,బొడ్డుపల్లి లక్ష్మణ్,పికిలి రాము,ఖలీల్, జర్నలిస్టులు.గోపాల్,దినేష్, కుమార్,శ్యామ్, శ్రీనాథ్,మల్లి ఖార్జున్, తిరుపతి, బంకల రవి, పురుషోత్తం, గోపాల్, అనిల్, గట్టు శేఖర్,బొడ్డుపల్లి రాజు, అరుణ్ రాజ్, మదనాపురం రవి, గోపాల కృష్ణ, రాములు, గంధం రవి,ఫోటోగ్రాఫర్స్. యూసఫ్, ఆంజనేయులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

### - రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కాయితీ ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరిం చాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కాయితీ ఆశాదీప్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మార్చాల గ్రామంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి ప్రారంభించారు, క్రీడాకారులను కరచలనం చేసుకుంటూ పరిచయం చేసుకున్నారు, క్రీడాకా రులను ఉద్దేశించి ఆశాదీప్ రెడ్డి మాట్లా డుతూ చిన్ననాటి నుండి ప్రతి ఒక్కరు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆశాదీప్ రెడ్డి పేర్కొన్నారు, మన ప్రాంత ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి క్రీడలు అంటే ఎంతో మక్కువని క్రీడల పై ప్రత్యేకదృష్టి పెట్టారన్నారు,క్రీడాకారులను రాష్ట్రప్రభుత్వం ప్రోత్సహిస్తుందని గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్కరు క్రీడల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు, క్రీడలతోనే శరీర దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందుతాయని ఆశాదీప్ రెడ్డి పేర్కొన్నారు, క్రీడాకారులు తమ నైపుణ్యత కనబరిచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## పరిసరాలు పరిశుభ్రతతోనే మలేరియాను నిర్మూలించవచ్చు

### - డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ భీమా నాయక్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పరిసరాలు పరిశుభ్రతతోనే మలేరియాను నిరమ్మాలించవచ్చని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ భీమా నాయక్ తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి లో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు, సందర్భంగా డాక్టర్ భీమ నాయక్ మాట్లాడుతూ పారిశుద్ధ్యం లేకుండా ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రం చేసుకున్నట్లయితే మలేరియా దోమలు దరికి చేరవని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసులు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, తదితరులు ఉన్నారు.

## దేవాలయ అభివృద్ధికి రూ.2 లక్షలు విరాళం



**చారకొండ: మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రెండవ ఆపర భద్రాధిగా పేరుగాంచిన చారకొండ మండలంలోని సిరసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి రూ. 2 లక్షలు విరాళం అందజేశారు. ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృ షి చేస్తానని అన్నారు. తండ్రా గ్రామంలో కాయితి ఆశాదీప్రెడ్డి నివాసంలో ఆయనను ఆలయ పురోహితుడు దేరం లక్ష్మణశర్మ. ఆలయ మేనేజర్ నిరంజన్ కలిసి శాలువతో సన్మాని ఉంచి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నిలిచిపోయిన రోడ్డు పనులు పూర్తి చేయాలి

### - మాజీ ఎంపీటీసీ వేపూరు రాములు



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** కోయిల్ కొండబిఅప్పక్ పల్లి రోడ్డు అర్ధాంతరంగా ఆగి పోయిందనీ వెంటనే పూర్తి చేయాలని నారాయణపేట మండల బిఆర్ఎస్ అద్యక్షుడు మాజీ ఎంపిటిసి వెపూర్ రాములు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం కోయిలకొండ నుండి అప్పంపల్లి వరకు 55 కోట్లతో మంజూరు చేసిన డబల్ రోడ్డు పనులు మధ్యలోనే వదిలేసిన కాంట్రాక్టర్. అటు వెళ్ళకుండా ఇటు అప్పంపల్లి వరకు రోడ్డు వేసి మధ్యలో బొమ్మను పాడు బోయిలపల్లి వరకు రోడ్డు పనులు చేసి మధ్యలోనే వదిలేయడం జరిగిందన్నారు దాంతో చుట్టుపక్కల 10 గ్రామాల ప్రజలు నారాయణపేట జిల్లా కేంద్రానికి చేరుకోవాలంటే నరకయాతన కంటే దారుణమైన పరిస్థితి ఉందని అన్నారు. కాంట్రాక్టర్ ని నిలదీస్తే పెండింగ్ బిల్లులు వస్తేనే పూర్తి చేస్తామని అని అంటున్నారనీ అన్నారు. దాదాపుగా వందల మంది ప్రజలు విద్యార్థులు అందరూ జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే నరకం అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజలు ఇంత ఇబ్బంది పడుతుంటే అధికారులు ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే మధ్యలో ఆగిపోయిన రోడ్డు పనులు పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే





**మక్తల్, మేజర్ న్యూస్ :** మక్తల్ పట్టణం క్రీడాకారులకు పెట్టింది పేరని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శుక్రవారం ప్రారంభమైన మక్తల్ సూపర్ ప్రీమియర్ లీగ్ ఎంఎస్‌పీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యేమాట్లాడుతూ... ఒకప్పుడు క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్, కబడ్డీ వంటి క్రీడలతో కళకళలాడిన ఈ మైదానాన్ని పూర్వ వైభవానికి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.క్రీడల వల్ల కలిగే అనేక ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని , స్టేడియం నిర్మాణంలో కుదించుకుపోయిన క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. క్రీడాకారులు గెలుపు ఓటములను క్రీడా స్ఫూర్తితో స్వీకరించాలని ఆయన ఆకాంక్షించారు. పూర్తిస్థాయి క్రీడా మైదానంతో పాటు క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్ కోర్టులు, ఇండోర్ స్టేడియం వంటి మౌలిక సదుపాయాలను కల్పించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.ఎంఎస్‌పీఎల్ టోర్నమెంట్ నిర్వాహకులు కోళ్ళ వెంకటేష్ తదితరులను ఎమ్మెల్యే అభినందించారు. బహుమతుల ప్రదానోత్సవానికి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిని ఆహ్వానించి, స్టేడియం నిధుల కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జి.లక్ష్మారెడ్డి, నిర్వాహకులు కోళ్ల వెంకటేష్, సీఐ రామ్ లాల్, ఎస్ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు.

## కెసిఆర్ సభను విజయవంతంచేయండి

### - ఇచ్చిన హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం - మాజీఎమ్మెల్యే గువ్వలబాలరాజ్



**వంగూరు మేజర్ న్యూస్ :** ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో బిఆర్ఎస్ పార్టీఆధ్వర్యంలో నిర్వహించే రజితోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నాగర్ కర్నూల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గువ్వల బాలరాజు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు గుప్పించి ప్రజలను వంచించి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలు అమలు పరచడంలో పూర్తిగా విఫలమైందని ఎద్దేవా చేశారు. రుణమాఫీ పూర్తిగా అమలు కాకపోవడంతో రైతాంగం దిక్కుతోతని స్థితిలో ఉన్నారని అయినా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అమలు చేశామనడం సిగ్గుచేటు అన్నారు. రెండు సీజన్లు దాటినా రైతు భరోసాఇవ్వకుండా కాలయాపన చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం దివాలా కోరుకు నిదర్శనం అన్నారు. పింఛన్లను రెట్టింపు చేసి ఇస్తామని అనేక పథ కాలను ఆశ చూపి నిరుపేదలను మభ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన వెంటనే సొంత గ్రామంలో మొదలు పెట్టిన సోలార్ విద్యుత్తు రోడ్ల మరమ్మత్తు పనులు ఇంతవరకు పూర్తి కాలేదని దీంతోపాటు మండలంలో చేపట్టినరోడ్ల మరమ్మత్తు పనులు అలాగే నత్త నడకన నడుస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో అభివృద్ధిని ఎలా సాధిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రమైన వ్యతిరేకత ఉందని గ్రహించి స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు సాహసం చేయడం లేదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను జ్ఞాపకం చేసుకొని కెసిఆర్ ను స్మరించుకుంటున్నారని అన్నారు. మండల ప్రజలు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే కేసీఆర్ సభకు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం మాజీ సర్పంచి పుల్లయ్య యాదవ్ మాజీ ఎంపీటీసీ భర్త శ్రీశైలం యాదవ్ కాంగ్రెస్ పార్టీ నుండి తిరిగి మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మందా రాజేందర్ రెడ్డి నరేందర్ రావు శ్రీపతిరావు నరసింహారెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆంజనేయులు సంపత్ శ్రీనివాసరెడ్డి అంకు సురేందర్ జయప్రసాదరావు పగిళ్ల సత్యం లక్ష్మణ్ సాయిలు తవిటి నాగేష్ జయపాల్ రెడ్డి బాలస్వామి గౌడ్ జీవన్ పకీర దామోదర్ నిరంజన్ లచ్చు నాయక్ మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగ నైపుణ్యం పెంచేందుకు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని మంత్రికి ఎమ్మెల్యే వినతి

### - గద్వాలలో ఎమ్మెల్యే, కలెక్టర్‌ను కలిసిన టాస్క్ ప్రతినిధుల బృందం



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో చదువుకున్న మరియు చదువుకోని యువతి యువకులకు ఉద్యోగ నైపుణ్య అవకాశాలు పెంపొందించి ఉపాధి కల్పించాలని కోరుతూ ఇటీవల గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని ను కలిసి విన్నవించారు. మంత్రి సానుకూలంగా స్పందించారు. మంత్రి ఆదేశాల మేరకు తెలంగాణ అకాడమిక్ ఫర్ స్కిల్స్ డెవలప్మెంట్ (టాస్క్) సీఈఓ శ్రీకాంత్ సిన్హా మరియు ప్రతినిధుల బృందం గద్వాల ఎమ్మెల్యేకిను కలిశారు. అనంతరం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తో పాటు వీరు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ని కలిసి వివరించారు. జిల్లా కేంద్రంలో మౌలిక వసతులు కల్పిస్తే ఉద్యోగ నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. అయితే త్వరలోనే మౌలిక వసతులు కల్పిస్తామని కలెక్టర్ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జె విజయ్ కుమార్, జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబు నాయుడు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు

### - ఇందిరమ్మ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయకుండా లబ్ధిదారుల ఎంపిక - సిపిఎం పార్టీ నాయకుల ఆరోపణ



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పూర్తిగా అవకతవకలు జరిగావని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జిఎస్. గోపి, జిల్లా నాయకులు ఎస్. రాజు, బి. వెంకటేష్, ఎస్. అజయ్ లు ఆరోపించారు. శుక్రవారం అమరచింత మున్సిపాలిటీ లోని జిఎస్ భవనంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరచింత పట్టణంలో 10వార్డులలో ఇందిరమ్మ వార్డు కమిటీల సమావేశాన్ని నిర్వహించకుండా మున్సిపాలిటీ కమిషనర్ అధికార పార్టీ అండదండలతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయకుండా కేవలం అన్హర్వులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని వారు ఆరోపించారు. గత ఆరు నెలలుగా ఇందిరమ్మ వార్డు కమిటీలను ఎంపిక చేయడం జరిగిందని ఇప్పటివరకు కూడా గ్రామ సభలు నిర్వహించకుండా ఎవ్వరికి తెలియకుండా ఇందిరమ్మ ఇండ్ల జాబితాను విడుదల చేయడం జరిగిందని వారు ఆరోపించారు. ఆ జాబితాలో పట్టణంలో ఇండ్లు కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని ఆరోపించారు. తక్షణమే మున్సిపాలిటీ అధికారులు ఆ జాబితాను రద్దుచేసి పట్టణంలోని 10 వార్డులలో గ్రామసభలను నిర్వహించి అర్హులను ఎంపిక చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఇండ్లు లేని నిరుపేదలచే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

## విద్యార్థిని కొట్టిన వార్డెన్ పై కేసు నమోదు

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** విద్యార్థిని చేతిపై కట్టెతో కొట్టిన సంఘటన మండల పరిధిలోని కొత్తపల్లి గురుకుల పాఠశాలలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చౌడపూర్ మండల పరిధిలోని గోప్యా నాయక్ తండాకు చెందిన వినోద్(12) కొత్తపల్లి గురుకుల పాఠశాలలో 6వ,తరగతి చదువుతున్నాడు.ఈనెల 18వ,తేదీన హాస్టల్ వార్డెన్ బాలచందర్ నాయక్ వినోద్ ను కట్టెతో కుడిచేతి మణికట్టుపై బలంగా కొట్టగా,చెయ్యి పనిచేయడం లేదని,వినోద్ తండ్రి భాస్కర్ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## ఉగ్రదాడి పిరికి పందచర్య



**కోస్గి మేజర్ న్యూస్:** జమ్మూ కాశ్మీర్ లోని పహెల్గమ్ లో ఉగ్రవాదులు సృష్టించిన నరమేధం పిరికిపంద చర్య అని కోస్గి మండల బిజెపి అధ్యక్షులు పాలెం ప్రశాంత్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పహెల్గం ప్రాంతంలో ఉగ్రవాదులు జరిపిన దాడుల్లో భారత పర్యటకులు మృతి చెందడం , యావత్ భారతదేశాన్ని కలచివేసిందని అన్నారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పైశాచికంగా ఒక్కొక్క హిందువును మతం అడిగి చంపడంపై ఇది యావత్ హిందువులపై జరిగిన దాడి అని అన్నారు.పహెల్గమ్ దాడికి త్వరలోనే ప్రపంచం ఉలిక్కిపడే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతికారం తీర్చుకుంటుందని, పాకిస్తాన్ ఉగ్ర మూకలను, వారికి సహకరించిన మతోన్మాదులను ఏరివేసే పనిలో ఉన్నారని అన్నారు.కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం 48 గంటల్లోనే ఉగ్రవాదులను మట్టుపెట్టిందని అన్నారు. పాకిస్థాన్ జీవనాధార అయిన సింధు నది నీటి ఒప్పందాలను నిలిపివేయడం వల్ల పాకిస్థాన్ ఆర్థిక మూలాలు దెబ్బతింటాయని అన్నారు.ప్రపంచ దేశాలు భారత్‌కు అనుకూలంగా తీవ్రవాదాన్ని అణిచివేసేందుకు ముందుకు వస్తున్నాయని అన్నారు. ఉగ్రవాదుల చేతిలో అమరులైన భారతీయుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీకాంత్ గౌడ్,

## ఉగ్ర వాది దాడిలో మృతి చెందిన భారతీయులకు ముస్లింలు ఘనంగా నివాళులు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** జమ్మూ కాశ్మీర్ పహాల్గంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన భారతీయుల ఆత్మకు శాంతి కలగాలని మండల ముస్లింలు మసీదుల దగ్గర ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జుమా మసీద్ దగ్గర ముస్లింలు నల్ల బ్యాడ్జిలు ధరించి నివాళు లర్పించి నమాజ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయుల పైన ఉగ్రవాదులు దాడి పిరికిపంద చర్య అని ఉగ్రవాదులను హతమార్చడం కోసం భారతీయులంతా ఏకం కావాలని తెలిపారు అదేవిధంగా మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలో మసీదు దగ్గర ముస్లింలు ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పెద్ద మొత్తంలో ముస్లింలు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులను ఉరి తీయాలి అమరచింతలో ముస్లింల నిరసన



**అమరచింత, మేజర్ న్యూస్:** కాశ్మీర్ లోని పహల్గాం లో పర్యాటకులపై కాల్పులు జరిపి అమాయకులను బలిగొన్న ఉగ్రవాదులను తక్షణమే కఠినంగా ఉరితీయాలని డిమాండ్ చేస్తూ అమరచింత మునిసిపాలిటీలోని జామా మసీదు కమిటీ ఆధ్వర్యంలో శు క్రవారం నిరసన ప్రదర్శన చేశారు. పట్టణంలోని జామా మసీదులో ఆరోజు మధ్యాహ్నం నమాజ్ అనంతరం ముస్లింలు మూకుమ్మడిగా నల్ల బ్యాడ్జీలు ధరించి ఉగ్ర మూకలను భారతదేశంలో లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఉగ్ర దాడులతో దేశ సమైక్యతను దెబ్బతీయలేరని, దేశ ప్రజలందరూ ఉగ్రవాదుల యొక్క చర్యలను ఖండించాలని ముస్లింలు పిలుపునిచ్చారు. ఉగ్రవాదం వల్ల ప్రపంచ మానవాళికి నష్టం కలుగుతుందని దేశంలో ఉగ్రవాదం లేకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేందుకు ఉగ్రవాద ప్రేరేపిత సమస్యలు దేశంపై ఉగ్రవాదులు దేశంపై దాడులు చేస్తున్నారని దేశ సమైక్యతను కాపాడేందుకుగాను ప్రజలందరూ ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు ముందుకు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జామా మసీదు కమిటీ అధ్యక్షుడు అయుబ్ ఖాన్, కమిటీ నాయకులు తౌఫిక్, అశు, నిస్సార్, అన్సార్, మహమూద్, నబి, పాషా,, అక్బర్, బాబు, సమీర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెడితే చర్యలు

### - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం, ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ. రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు.సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్ బుక్,ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియో లు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది కావున ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు.

## నేరాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం తనిఖీలు

### - డీఎస్పీ వెంకటేశ్వర రావు...





**వనపర్తి క్రైమ్ మెజర్ న్యూస్ :** శుక్రవారం వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు వనపర్తి డిఎస్పీ,వెంకటేశ్వర రావు, వనపర్తి సీఐ,ఎం. క్రిష్ణయ్య ఆధ్వర్యంలో సీఐలు -01 ఎస్సైలు -11 మంది మొత్తం 70 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి వనపర్తి పట్టణ పోలీస్టేషన్ పరిధిలోని పీర్లగుట్ట డబుల్ బెడ్ రూమ్స్ దగ్గర పోలీసులు ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ తనిఖీలు నిర్వహించి సుమారు 100 ఇళ్లను సోదాలు చేశారు. పత్రాలు సరిగా లేని మరియు నెంబర్ ప్లేట్ లేని ద్విచక్రవాహనాలు మొత్తం 24 వాహనాలు అదుపులోకి తీసుకొని సీజ్ చేసి వనపర్తి పట్టణ పోలీస్టేషన్ కు తీసుకువెళ్లారు. సంబంధిత వాహనాల యజమానులు తమ వాహనాల పత్రాలను చూపించి వాహనాలను తీసుకువెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి , ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ, రాందాస్ తేజావత్, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వర్ రావు, వనపర్తి సిఐ, ఎం,కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్ వనపర్తి రూరల్ ఎస్సై, జలేందర్ రెడ్డి, అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్, మరియు కానిస్టేబుల్స్, మహిళ కానిస్టేబుళ్లు. హోంగార్డ్స్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : అవగాహన సదస్సులో ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్



**లింగాల, మేజర్ న్యూస్:** ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. శుక్రవారం సురాపూర్ గ్రామంలో సైబర్ మోసాలపై అరికట్టడంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు అవలంబించే కొన్ని విషయాలను వివరించారు. మేము సిబిఐ పోలీసులమని మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చేస్తామని బెదిరించి డబ్బులు గుంజడం జరుగుతుందని అలాంటివి నమ్మొద్దని అన్నారు. ఇలా ఎన్నో రకాల మాయమాటలు చెప్పి మీ డబ్బును సైబర్ వాళ్ళు స్వాహా చేస్తున్నారని వెల్లడించారు. ఇటువంటి మాయ మాటలు నమ్మకండి మోసపోకండన్నారు. ఒకవేళ మోసపోతే వెంటనే 1930 కు కాల్ చేసి జరిగిన నేరంపట్ల ఫిర్యాదు చేయాలన్నారు. ప్రజలు అడిగిన సందేహాలకు ఎస్ఐ వెంకటేశ్వర్లు గౌడ్ నివృత్తి పరుచుతూ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

## కార్మికుల సమ్మె హక్కును నిషేధిస్తారా సిఐటియు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో కార్మిక చట్టాల సవరణ ద్వారా కేంద్ర ప్రభుత్వం కార్మికుల సమ్మె హక్కును నిషేధించే అవకాశం ఉందని సిఐటియు జిల్లా కార్యదర్శి వివి నరసింహ కార్మిక వర్గాన్ని హెచ్చరించారు ఉప్పేర్ నరసింహ అధ్యక్షతన జరిగిన సిఐటియు మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని దీని ద్వారా కార్మికులు సమ్మె చేసే హక్కును కోల్పోతారని అన్నారు సమ్మె హక్కు సంఘటితంగా సమిష్టి చర్యలకు పూనుకోవడం కార్మిక వర్గానికి ఇవ్వబడిన ప్రాథమిక హక్కు అని బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక చట్టాల సవరణ ద్వారా సమ్మెను పూర్తిగా నిషేధించే పరిస్థితి ఏర్పడిందన్నారు అత్యవసర సర్వీసుల్లో గతంలో సమ్మె నోటీసు ఇచ్చిన 14 రోజుల తర్వాత 42 రోజుల ముందు గా సమ్మెకు వెళ్లే హక్కు ఉండేదని అన్నారు కానీ కార్మిక చట్టాల సవరణ ద్వారా దానిని 60 రోజుల ముందుకు సమ్మెకు వెళ్లేలా నిబంధన మార్చారని అన్నారు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా మే 20న చేపట్టబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ధరూర్ మండలంలోని ప్రతి గ్రామానికి తీసుకెళ్లాలని కార్మిక వర్గానికి సూచించారు సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ హమాలి కార్మికులు మేకల నరసింహులు దేవదాసు ట్రాన్స్ పోర్ట్ కార్మికులు వెంకటేష్ రాజు ఆశా కార్యకర్తలు మణెమ్మ జ్యోతి సుశీల మధ్యాహ్న భోజనం వర్కర్లు షాంశాద్ అమీర్ బేగం గ్రామ పంచాయితీ కార్మికుడు సవరన్న ప్రభుత్వ పాఠశాలల పారిశుధ్య కార్మికులు సువార్త దౌలత్ బి లక్ష్మి హాజరయ్యారు.

## ఉగ్ర దాడులను నిరసిస్తూ క్రొవొత్తుల నిరసన ర్యాలీ

### - ర్యాలీలో పాల్గొని సంతాపం వ్యక్తం చేసిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్



**గద్వాల్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడులను నిరసిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఏఐసిసి, టిపిసిసి పిలుపు మేరకు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం క్రొవొత్తులతో నిరసన వ్యక్తం చేశారు.పాత బస్టాండు నుండి క్రిష్ణవేణి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ కాశ్మీర్ లోని పహల్గ%శీ% లో ఉగ్రవాదులు పర్యాటకులను 27 మందిని పొట్టన పెట్టుకున్న ఘటనను నిరసిస్తూ,కాశ్మీర్ ఘటనను ముక్తకంఠంతో ఖండించారు.ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,డిటిడిసి నర్సింహులు, శ్రీనివాస్ గౌడ్,భాస్కర్ యాదవ్,పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,డి.ఆర్.శ్రీధర్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,పులిపాటి వెంకటేష్,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,పాతపాలెం ఆనంద్ గౌడ్,సురేష్, జమ్మిచేడు ఆనంద్, టిఎన్ఆర్ జగదీష్, వెంకటస్వామి ఆచారీ,మహేష్, కౌసర్ బేగ్, సామి,మ్యడం రామకృష్ణ, తిమోతి, నాగరాజు,కృష్ణయ్య గౌడ్, బంగి నవీన్, నారాయణ, రాజారెడ్డి,సతీష్,దడవాయి నర్సింహులు, మద్దిలేట్టి,కృష్ణయ్య యాదవ్, రాముడు, భాస్కర్, కిఫాయిత్,మనోజ్,హఫీజ్ తదితరులు ఉన్నారు.

## అగ్రహారంతండలో ఖాళీ బిందెలతో నిరసన



**చారకొండ: మేజర్ న్యూస్** : మండల పరిధిలోని ఆగ్రహారంతండాలో గత వారం రోజుల నుండి మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో శుక్రవారం తండా వాసులు ఖాళీ బిం దెలతో రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా తండా వాసులు మాట్లాడుతూ గత వారం రోజులుగా తండాలో మిషన్ భగీరథ తాగునీరు లేక పోవడంతో సమీపంలోని వ్యవసాయ పోలాల్లోని బోర్ల నుండి తాగునీరు తెచ్చుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ బోర్లు చెడిపోయిన వాటికి మరమ్మత్తులు చేసే నాథుడు కర వయ్యారని ఆరోపించారు. తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం చేయకూడదని గతంలో ఎన్నో సార్లు పంచాయతీ కార్యదర్శికి, మిషన్ భగీరథ అధికారులకు విన్నవించిన పలితం లేదని మ ండిపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని అన్నారు. వేసవి కాలం కావడంతో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తండా వాసులకు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తాగునీరు అందించేవరకు ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తండావాసులు హెచ్చరించారు.

## సాగర మండల కమిటీ ఎన్నిక



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల సాగర కమిటీని శుక్రవారం నాడు మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయ ప్రాంగణంలో మండల కమిటీని ఎన్నుకున్నారు రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలక సత్యం మాజీ మండల అధ్యక్షులు సత్యం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు అధ్యక్షులుగా నీ రడీ విష్ణు ఉపాధ్యక్షుడిగా అయోధ్య రాములు సహాయ కార్యదర్శిగా చంద్రాయుడు కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాసులును ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సాగర సంఘం నాయకులు సత్యనారాయణ చీర్ల విష్ణు స్వామి జనార్ధన్ చినరాయుడు తదితరులున్నారు.

## ప్రమాదవశత్తు గేదెల కొట్టం దగ్ధం





**చారకొండ: డేంజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన జెల్ల గురువయ్యగౌడ్ తన వ్యవసాయ పొలంలో గేదెల కోసం వేసిన గేదెల కొట్టం శుక్రవారం తెల్లవారుజామున ప్రమాదవశత్తు కాలి బుడిదయ్యింది. గమనించిన చుట్టు పక్కల రైతులు కొట్టంలో ఉన్న గేదెలను అక్కడి నుంచి తప్పించడంతో గేదెలకు ప్రమాదం తప్పింది. నీటితో మంటలను ఆర్పే ప్రయత్నం చేసిన ఫలితం లేకపోయింది. రూ.80 వేలు నష్టం జరిగిందని బాధిత రైతు జెల్ల గురువయ్యగౌడ్ పేర్కొన్నారు.

## నేడు భూభారతి పోర్టల్ పై అవగాహన సదస్సు. తాహసిల్దార్ ఇబ్రహీం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో నేడు భూభారతి పోర్టల్ పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ ఇబ్రహీం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు అవగాహన సదస్సు ఉంటుందని రైతులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు, ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్, అడిషనల్ కలెక్టర్ హాజరవుతున్నట్లు తాహసిల్దార్ ఇబ్రహీం పేర్కొన్నారు.

## లేబర్ కోడ్‌లతో కార్మికులకు అన్యాయం.




**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న లేబర్‌కోడ్‌లతో కార్మికులకు అన్యాయమని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి,ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం వంగూరు మండల కార్యదర్శి శివరాములు అధ్యక్షతన నిర్వహించారు, ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఒక బిఎంఎస్ తప్ప ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో మే 20వ తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతుందన్నారు, సమ్మెలో యూనియన్లకు అతీతంగా అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు, బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆదానీ, అంబానీలకు మేలు జరిగే విధంగా ఉన్నాయని పేద ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని మండిపడ్డారు 100 సంవత్సరాల క్రితం సాధించుకున్న 29కార్మిక చట్టాలని రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం తీసుకురావడంపై తీవ్రంగా ఖండించారు. కోడులను రద్దు చేసే వరకు ఎంతటి పోరాటానికైనా కార్మికులు సిద్ధంగా ఉన్నారని ఆంజనేయులు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు మాసమ్మ, జయమ్మ ,అలివేల, బాల మల్లయ్య, సుభద్ర, ఆంజనేయులు చంద్రకళ, శ్రీదేవి, సుమతి, విద్యారాణి, తదితరులు ఉన్నారు.

## పాక్‌కు వ్యతిరేకంగాముస్లిం సోదరుల నిరసన



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండల కేంద్రంలో శుక్రవారం ప్రార్థనల అనంతరం జామియా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు భారతీయుల హత్యకు నిరసన కౌకుంట్ల జామియా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నిరసన తెలపడం జరిగింది. మరియు అదే విధంగా దేవరకద్రలో కూడా నల్ల బ్యాడ్జీలతో ముస్లిం సోదరులు. నిరాశనలు తెలియజేశారు. కమిటీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ జహంగీర్ గారు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా కలసికట్టుగా ఉన్న భారతీయులను పాకిస్తాన్ ఎన్నికుయుక్తులు చేసిన భారతీయులమందరం ఒక్కటై పాకిస్తాన్ను నామరూపాలు లేకుండా చేస్తాం. హిందుస్థాన్ జోలికి వస్తే ప్రపంచంలో పాకిస్తాన్ ను ఏకాకి చేస్తాం. భారతీయుల ఐక్యతను ఏ శక్తి అడ్డుకోలేదు. దీనిలో భాగంగా ఏప్రిల్ 30వ తారీకు ముస్లిం సోదరులు అందరూ కూడా వారి వారి ఇళ్ళలో 10 నిమిషాలు కరెంటు ఆఫ్ చేసి నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు. ఖబర్దార్ పాకిస్తాన్ ఉగ్రవాదుల్లారా అని హెచ్చరించి నిరసన తెలుపడం జరిగింది.

## నిందితులను కఠినంగా శిక్షించాలి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** పహాల్గం ఉగ్ర దాడికి నిరసనగా దేవరకద్ర మండల కేంద్రంలోని జమియా మజీద్ లో శుక్రవారం ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలో ధరించి శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ పర్యటకులపై దాడిని తీవ్రంగా ఖండించారు అమాయకులైన ప్రయాణికులపై దాడి చేయడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు మృతుల ఆత్మ శాంతి కలగాలని మౌనం పాటించారు యావత్ భారత వాణి ఇలాంటి ఘటనలను ఖండించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వెంటనే సైనిక చర్యలను చేపట్టి ఇలాంటి చర్యలు పునరుద్ధం కాకుండా కేంద్రం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో మైనార్టీ సోదరు లు పాల్గొన్నారు.

## నేడే బిఆర్ఎస్ జెండా పండుగ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న సందర్భంగా మండల పరిధిలోని ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉదయం 8గంటలకు గులాబీ జెండా పండుగ నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాడేమోని నరసింహులు తెలిపారు.మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో శుక్రవారం మాజీ ఎంపీపీ శ్రీనయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ జెండా పండుగకు సిద్ధమైంది.

## అడ్డాకులలో కొవ్వొత్తులతో పహాల్గామ్ మృతులకు నివాళి



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు మంగళవారం కాశ్మీర్ పహల్గాం లోయలో 27 మంది భారత హిందూ పర్యాటకులపై మతం పేరు అడిగి పైశాచికంగా దాడి చేసి చంపేసినందుకు నిరసనగా శుక్రవారం సాయంత్రం అడ్డాకుల మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో గల వివేకానందస్వామి విగ్రహం కొవ్వొత్తులతో గ్రామస్థులు అమరులైన వారికి నివాళి అర్పించారు. హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయం నుండి ర్యాలీ నిర్వహించి వివేకానంద విగ్రహం దగ్గర కొవ్వొత్తులు, మొబైల్ ఫ్లాష్ లైట్ల వెలుతురుతో నిరసన తెలిపి నివాళి అర్పించారు. అదేవిదంగా మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి. సీఐ నాగార్జున.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున తెలిపారు. శుక్రవారం కల్వకుర్తి మార్కెట్ ప్రాంగణంలో కారు డ్రైవర్లకు, హమాలీలకు, ఇతరులకు సైబర్ నేరలు, అధిక వడ్డీల పై వచ్చే అనర్థాలపై సీఐ అవగాహన కల్పించారు, ఆన్లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఆధార్ కార్డు నెంబరు, ఓటిపి, బ్యాంకు వివరాలు చెప్పొద్దని సీఐ నాగార్జున సూచించారు, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సిఐ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఉగ్రవాదులకు తగిన శాస్తి జరగాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** కాశ్మీర్‌లోని పెహల్గామ్ ప్రాంతంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు పైశాచికంగా ఒక్కొక్క హిందువులపై దాడులు చేసి హత్య చేయదాన్ని ఖండిస్తూ ఉగ్రవాదులకు తగిన శాస్తి జరగాలని ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.విజయ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మృతులకు సంతాపం వ్యక్తం చేశారు. ఉగ్రదాడినీ పిరికి పంద చర్యఅని వారి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వానికి బాసటగా నిలువలని కోరారు.మరీ మతం కనుక్కొని చంపడం భారతదేశంలోని ప్రతి పౌరుని హృదయం కలచివేసిందని అన్నారు.ఈ దుశ్చర్యను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. అన్నారు. మతం అడిగి మరి చంపిన ఉగ్రవాదులపై భారత ప్రభుత్వం ప్రతీకార చర్య తప్పక తీసుకుంటుందని పాకిస్తాన్‌కు తగినబుద్ధి చెప్పడం ఖాయమని అన్నా రు.బాధితుల కుటుం బాలకు ప్రతి ఒక్కరూ అండగా నిల వాలనీ కోరారు.

## ఈనెల 27న వరంగల్ సభకు తరలిరండి

### - మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపు



**మక్తల్ మేజర్‌న్యూస్:** ఈనెల 27న వరంగల్ జిల్లా కేంద్రంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు గులాబీ జెండా చేతపుని పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు శుక్రవారం ఉదయం మక్తల్ పట్టణంలోని జాతీయ రోడ్డు పైన వరంగల్ సభకు సంబంధించిన గోడ పోస్టర్ వేసి అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి గులాబీ జెండా ఒకటే శ్రీరామరక్ష అని అందుకు ప్రతి గ్రామ మండల జిల్లా స్థాయి నుంచి పెద్ద ఎత్తున ఆ సభకు స్వచ్ఛందంగా తరలి వెళ్లడానికి ప్రజల సిద్ధమయ్యారని చెప్పారు ఈ సభ దేశములనే అతిపెద్ద సభగా నిల్చడం ఖాయమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఇంత పెద్ద సభను నిర్వహించడం పట్ల తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు సొంత ఇంట్లో జరిగే పండుగగా స్వీకరిస్తున్నారని తెలిపారు ఈ సభకు మక్తల్ నియోజకవర్గం నుంచి దాదాపు 5,000 మంది ప్రతినిధులు వెళ్లడం జరుగుతుందని తెలిపారు అందుకు కావాల్సిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామని చెప్పారు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కార్యకర్తలు సభకు వెళ్లేటప్పుడు ఆయా గ్రామాలలో పార్టీ జెండాను ఆవిష్కరించి బయలుదేరాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్న హనుమంతు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అన్వర్ హుస్సేన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులుగోవిందరావు జుట్ల శంకరు గుర్లపల్లి గాలి రెడ్డి బండారి ఆనందు కర్రెమ్ అంజనేయులు మామిళ్ళ అమ్రేష్ భూత్పూర్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఐయాక్ట్ కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు చైర్మన్- కం- జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి పాపిరెడ్డి శుక్రవారం జిల్లా కోర్టులో స్పెషల్ లోక్ అదాలత్ లో ఎన్ ఐ యాక్ట్ కేసుల గురించి బ్యాంక్ మనేజర్స్, ఫైనాన్స్ ఇన్స్టిట్యూషన్స్/ స్టేక్ హోల్డర్స్, స్టాండింగ్ కౌన్సిల్స్ తో సమావేశం ను నిర్వహించినారు. ఈ సమావేశంలో ఎన్ ఐ యాక్ట్ కేసెస్ సెటిల్మెంట్ గురించి మాట్లాడినారు. బ్యాంక్ మేనేజర్లుతో మరియు ఫైనాన్స్ ఇన్స్టిట్యూషన్స్, స్టేక్ హోల్డర్లతో స్పెషల్‌లోక్ అదాలత్‌లో అధిక మొత్తంలో కోర్టు పెండింగ్‌లో ఉన్న ఎన్నియాక్టివేసేస్ పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని, ఎన్ఐ యాక్ట్ కేసులలో ఉన్న కక్షిదారులకు అందరికీ నోటీసులు పంపించి వారి యొక్క కేసులలో తప్పకుండా హాజరు అయ్యే విధంగా కృషి చేయాలని తెలియచేసినారు. కక్షిదారులను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోమని తేలియచేసినారు. ఈ సమావేశంలో, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జిల్లా కార్యాదర్శి డి. ఇందిరా ,బ్యాంక్ మేనేజర్లు, ఫైనాన్స్ ఇన్స్టిట్యూషన్ ,స్టేక్ హోల్డర్స్ పాల్గొన్నారు.

## ఫుడ్‌సేఫ్టీ అధికారి పేరిట

### - ఫోన్ కాల్, డబ్బులు డిమాండ్

### - నకిలీ ఫుడ్ సేఫ్టీ అధికారి పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ఇటీవల సైబర్‌క్రైమ్స్ పెరిగిన నేపథ్యంలో మొబైల్ నెంబర్ 7780333488 నుండి కొందరు నేరగాళ్లు ఫుడ్ సేఫ్టీ అధికారి నంటూ కాల్ చేసి డబ్బులు పంపించండి అని డిమాండ్ చేస్తూ ప్రజలను బెదిరింపులు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇలా ఎవరన్నా చేస్తే మోస పోవద్దని మహబూబ్ నగర్ ఫుడ్ సేఫ్టీ అధికారి మనోజ్ ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎవరు కూడా కాల్ చేసి ఇలా చేయరని ,కాబట్టి జాగ్రత్త ఉంటు సైబర్ నేరాలపై అవగాహన తో ఉండాలని ఆయన ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## పాఠశాల విద్యార్థుల యూనిఫార్మ్స్ స్టిచ్చింగ్, కటింగ్‌లను పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర బాబు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో పాఠశాల విద్యార్థులకు అందించే యూనిఫామ్స్ అనగా ఏకరూప దుస్తులు పంపిణీ చేసి మరియు కటింగ్ మరియు స్టిచ్చింగ్ సంబంధించిన విధానాన్ని పరిశీలించడం జరిగింది. పాఠశాలలు ప్రారంభానికి ముందే ఏకరూప దుస్తులు అన్ని పాఠశాలలకు సరైన సమయంలో చేరాలని మరియు ఎటువంటి ఆలస్యం కాకుండా చూడాలని ఏకరూప దుస్తులను నాణ్యతగా కుట్టాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధరూర్ ఏపిఎం శోభారాణి మరియు సిఆర్పి నర్సింలు సిసి జయరాజు మరియు టైలర్లు పాల్గొనడం జరిగింది.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి





**దేవరకద్ర మేజర్ న్యూస్:** రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని దేవరకద్ర శాసన సభ్యులు జి.మధు సూధన్ రెడ్డి అన్నారు.శుక్రవారం దేవరకద్ర మండలం శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బిడ్డ ఎ.రేవంత్ రెడ్డి సి.ఎం.గా ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం తీసుకువచ్చిన భూ భారతి చట్టం రైతుల చుట్టం అన్నారు. ఈచట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భూ భారతి అమలుతో రైతులతో పాటుగా భూమి ఉన్న వారందరికీ మేలు జరుగుతుందని, భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. దేవరకద్ర మండలం లో 2 లక్షల లోపు రుణం తీసుకున్న రైతులకు 31 కోట్ల రూ.లు రుణ మాఫీ చేసినట్లు తెలిపారు, రైతు భీమా కింద చనిపోయిన 15 రోజుల్లోనే 50 మందికి 2 కోట్ల 50 లక్షలు రూ.లు సహాయం అందించినట్లు తెలిపారు రైతు భరోసా కింద 4 ఎకరాల లోపు ఉన్న వారికి 10 కోట్ల 75 లక్షలు రైతుల అకౌంట్లో జమ చేశామని అన్నారు.సన్న వడ్లు విక్రయించిన రైతులకు వానా కాలం సీజన్ లో బోనస్ గా 3 కోట్ల 77 లక్షలు రూ.లు రైతులకు అంద చేసినట్లు తెలిపారు.య్యాసంగి సీజన్ లో కూడా సన్న వడ్ల కు బోనస్ చెల్లిస్తామని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ లు నెరవేర్చేందుకు ప్రభుత్వం, సి.ఎం.,మంత్రులు, ఎమ్మెల్యేలు నిరంతరం శ్రమిస్తున్నట్లు తెలిపారు.జవాబు దారీగా రైతులకు సంక్షేమం కోసం ఈ చట్టాన్ని అమలు లోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు.పేదలకు సన్న బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు.7 లక్షల కోట్ల రూ. ల అప్పులకు అసలు వడ్డీలు కడుతూ ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులలో 80 శాతం భూ సంబంధిత సమస్యలు వస్తున్నట్లు తెలిపారు.భూమి రికార్డులలో నమోదు కాకపోవడం,ప్రభుత్వ అవసరాల కోసం సేకరణలో నిషేధిత జాబితా లోకి వెళ్ళడం వంటి సమస్యలు పరిష్కారం కోసం వస్తున్నారని తెలిపారు. సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు భూ భారతితో పరిష్కారమవుతాయని అన్నారు. ప్రజలు ఎలాంటి భూ సమస్యలున్నప్పటికీ కోర్టులను ఆశ్రయించకుండా అధికారుల స్థాయి లోనే సమస్యలు పరిష్కరించే వెసులుబాటును భూభారతి చట్టం తీసుకువచ్చిందని అన్నారు. భూ సమస్యల సత్వర పరిష్కారానికి ఈ చట్టం ఎంతగానో దోదపడుతుందని ఆయన అన్నారు. రిజిస్ట్రేషన్, సాదా బైనమా, సీలింగ్, అసైన్మెంట్ , వారసత్వ భూముల పరిష్కారంతోపాటు మార్పులు చేసుకునే అవకాశం భూ భారతి లో ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించాలని చట్టం లో పేర్కొన్నట్లు తెలిపారు.జూన్ లో నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో గ్రామ గ్రామానికి రెవెన్యూ అధికారులు వచ్చి దరఖాస్తులు తీసుకుని సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు.రిజిస్ట్రేషన్ మ్యుటేషన్ చేసేప్పుడు ప్రతి మార్పు సర్వే చేసి మ్యాపు రూపొందించి పాస్ పుస్తకంలో పొందు పరచి ప్రింట్ చేసి జారీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి భూమి కి భూదార్ నంబర్ ఇవ్వడం జరుగుతుందని,భూ వివాధాలకు చెక్ పడుతుందని అన్నారు. గ్రామంలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామం లో గ్రామ పరిపాలన అధికారిని నియమించడం జరుగుతుందని తెలిపారు. భూమి సర్వే కోసం లైసెన్సుడ్ సర్వేలను కూడా నియమించినట్లు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,అర్.డి. ఓ నవీన్,నియోజక వర్గ ప్రత్యేక అధికారి,జిల్లా సహకార అధికారి శంకరాచారి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, తహశీల్దార్ కృష్ణయ్య,ఎం.పి.డి. ఓ శ్రీనివాస రావు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భూభారతిలో పాల్గొనాలి

### - పకడ్బందీగా ఏర్పాట్లను చేపట్టాలి - జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి పథకాన్ని ప్రతి రైతుకు అవగాహన కల్పించేందుకు జిల్లాలోని ఆయా మండలాలలో భూభారతి అవగాహన సదస్సుల పేరిట ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహిస్తుంది .దీనిలో భాగంగా చిన్నచింతకుంట మండల కేంద్రంలో స్థానిక ఫంక్షన్ హాల్ లో నిర్వహించే భూభారతి అవగాహన సదస్సు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి జిల్లా ఉన్నత అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు.సీ.సీ కుంట, కౌకుంట్ల మండల రైతులకు ఒకే చోట భూభారతి అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామని ఈ రెండు మండలాల నుంచి తరలివచ్చే రైతులు, ప్రజలకు సరిపడ ఏర్పాట్ల ను పకడ్బందీగా చేపట్టాలని మండల స్థాయి అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి పథకాన్ని తీసుకొచ్చిందని, ఈ పథకంపై ప్రతి రైతుకు అవగాహన కల్పించేందుకు సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు.ఈ అవగాహన సదస్సులో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నత అధికారులతో పాటు తహసిల్దారు ఎల్లన్న, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, డిప్యూటీ తహ సిల్దార్ చంద్రశేఖర్, ఎస్సై రామ్ లాల్ నాయక్, ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి మార్కులతో విజయ దుందుభి మోగించిన స్కాలర్స్ కళాశాల విద్యార్థులు




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మంగళవారం ప్రకటించిన ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బైపీసీలో జిల్లా మొదటి రెండవ ర్యాంకులు సాధించి రాష్ట్ర స్థాయిలో మరోసారి విజయకేతనం సృష్టించారు. ద్వితీయ సంవత్సరంలో బైపీసీలో 992 మార్కులు శిరీష, 991 మార్కులు స్రవంతి, 990 మార్కులు షాహిస్త తహనియా, ఎంపీసీ విభాగంలో 992 మార్కులు సోని, 989 మార్కులు రాజు, సిఈసి విభాగంలో 917 మార్కులు శృతి, 916 మార్కులు చందు, 913 మార్కులు హర్షిత ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో 436 మార్కులు సుస్మిత, 435 మార్కులు అలీషా షాజీ, 434 మార్కులు సంధ్యారాణి, 433 మార్కులు మహాలక్ష్మి, 432 మార్కులు శ్రావణి, ఆస్మా, 430 మార్కులు బాంధవి, బిందు, ఎంపీసీ విభాగంలో 465 మార్కులు నర్మద, 463 మార్కులు శిరీష, గీత, ప్రణవి, విజయ్ కుమార్, సి ఈ సి విభాగంలో 341 మార్కులు శ్రావణి సాధించారు. అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్ మధుసూదన్ గుప్తా, డైరెక్టర్లు జగదీశ్వర్, వరప్రసాదరావు నాగేశ్వర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డిలు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :**
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
**గద్వాల జిల్లా :**
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
**నారాయణపేట జిల్లా :** ఊట్కూర్
**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
**నాగర్‌కర్నూల్ జిల్లా :**
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757